మహాలక్ష్మీ నమోస్తుతే..

◆ భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రులు

◆ వివిధ రూపాల్లో అమ్మవారి అలంకరణ

◆ ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం

పెబ్బేరు, అక్టోబర్ 18: పెబ్బేరులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. చిన్నచౌడేశ్వరీ ఆలయంలో సాయిగణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో బుధవారం అమ్మవారు మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలం లోనిపలు గ్రామాల్లోనూ దుర్గామాత ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు, మహిళలు అలరిస్తున్నారు.

లలితా త్రిపుర సుందరిదేవి రూపంలో అమ్మవారు

పెబ్బేరులో మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు

గాయత్రీదేవీగా..

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 18 : మండల కేంద్రంతో పాటు మండలం లోనిఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు బుధవారం గాయత్రీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలు, మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వేళలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మ, కోలాటాలు, బొడ్డెమ్మ తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు చేపడుతున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

లలితా త్రిపుర సుందరిదేవీగా..

వనపర్తి టౌన్, అక్టోబర్ 18 : జిల్లాకేంద్రంలోని పలు ఆలయాలు, మండపాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన అమ్మవారు నాలుగో రోజు లలితా త్రిపుర సుందరిదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి నవగ్రహ పూజ, అభిషేకాలు, కుంకుమార్చన, పుణ్యాహవచనం, సహస్ర నామార్చన, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ గావించారు. జిల్లా కేంద్రం లోని ఆర్యవైశ్య సంఘం ఆలయం, బ్రహ్మం గారి ఆలయం, మున్నురు కాపు, అయ్యప్ప స్వామి ఆయలం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, రామాలయం తదితర ఆలయాలు, మండపాల్లో అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు హిమ మతు, వివిధ ఆల యాల అధ్యక్షులు రామకృష్ణ, దేవరాజు, బ్రహ్మం గారి ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నయ్య, భాస్కరా చారి, అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు రమేశ్‌శర్మ, మల్లికార్జున్, నాగేశ్ తదితరులు ఉన్నారు.

కళాశాలలో బతుకమ్మ సంబురాలు

వనపర్తి టౌన్, అక్టోబర్ 18 : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళా శాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తంగేడు, బంతి, చామంతి, గునుగు తదితర పూలతో బతుకమ్మను తయారు చేసి గౌరమ్మలతో అలంకరించి విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 నిర్వాహకులు శ్రీరా మనాయక్, కరుణా కర్‌గౌడ్, ఇతర అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు ఉన్నారు.

పల్లెనిద్రతో సమస్యలు పరిష్కారం

◆ నిధులిచ్చిన మంత్రి నిరంజన్‌రెడ్డిని మరవకండి

◆ జానంపేటలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి పల్లెనిద్ర

జానంపేట గ్రామస్తులతో మాట్లాడుతున్న సింగిరెడ్డి వాసంతి

శ్రీరం గాపూర్, అక్టోబర్ 18: వనపర్తి జిల్లాలో 9ఏండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధిని చేసిన వ్యవసాయ శాఖ మంత్రి నిరం జన్‌రెడ్డిని ఆదరించాలని సింగిరెడ్డి వాసంతి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జానం పేటలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని వీధివీధిలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో 60ఏండ్లలో చేపట్టని అభివృద్ధి కేవలం 9ఏండ్లలో చేసి చూపిం చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డికే దక్కుతుం డ్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో వనపర్తిని అగ్రస్థానంలో నిలిపార న్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదిం చాలని ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగారు. మంత్రి నిరం జన్‌రెడ్డి కృషితో 60ఏండ్లలో ఎన్నడూలేని విధంగా గ్రామీణ ప్రాంత రోడ్లు పట్టణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి నిరం జన్‌రెడ్డి నిరం తు శ్రమజీవి అని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో మంత్రి నిరం జన్‌రెడ్డిని గెలిపిం చల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వినీలా రాణి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఆర్టీసీ లక్కీడ్రా

బస్టాండ్‌లో లక్కీడ్రా బాక్స్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

వనపర్తి టౌన్, అక్టోబర్ 18: దసరా పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ వంద రోజుల చాలెంజ్‌లో భాగంగా బుదవారం నుంచి ఆర్డీసీ లక్కీ డ్రా ప్రారంభమైంది. దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగ వరకు ఆర్టీసీ వందరోజుల చాలెంజ్‌ను చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 30వ తేదీ వరకు దసరా సందర్భంగా ప్రయా ణిచే ప్రయా ణికులకు ప్రతి రీజినల్ కేంద్రంలో (ఉమ్మడి జిల్లావ్యాప్తంగా) 10మంది చొప్పున డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఒక్కొక్క రీజినల్ పరిధిలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు మొత్తం 10మంది ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహు మతులు అందజేయనున్నారు. అందులో భాగంగా మొత్తం రీజినల్ పరిధిలోని డిపో బస్టాం డ్‌తో పాటు అయిజ, పెబ్బేరు, అలం పుల్, కొత్తకోట, తెల కపల్లి, బిజినపల్లి తదితర ప్రాంతాల్లో లక్కీ డ్రా బాక్స్‌లను బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు.

పోలింగ్ మెటీరియల్ సరఫరా, సేకరణ } కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

◆ కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

వనపర్తి, అక్టోబర్ 18: అసెంబ్లీ ఎన్నికల మెటీరియల్ సరఫరా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్‌నం దలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం చిట్యాల పరిధిలో మార్కెటింగ్ యార్డులోని గోదాంను పోలింగ్ మెటీరియల్ సరఫరా సేకరణ కేంద్రం వినియో గి చకునేందుకు చేస్తున్న ఏర్పాట్లును కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, ర్యాండమైజేషన్ పూర్తైన తర్వాత మార్కెట్ యార్డు భవనం లోకి మార్చనున్నట్లు పేర్కొన్నారు. అప్పటిలోగా భవనానికి ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం ఉండాల్సిన అన్ని వసతులు సిద్ధం చేయాలని అధికారులకు సూచిం చారు. విద్యుత్, సీసీ కెమె రాలు, ఇతర మౌలిక వసతులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరు పతిరావు, ఆర్డీవో పద్మావతి, ఎలక్షన్ సూపరింటెం డెంట్ రమేశ్‌రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

మార్కెట్ యార్డులో పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఉద్యోగం సాధించిన అభ్యర్థికి స్వీటు తినిపిస్తున్న సర్పంచ్ వెంకటరమణ

ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 18 : మండల కేంద్రానికి చెందిన గొల్లబాలయ్య కుమారుడు సంజీవ సైనిక విభా గం లోనిఅగ్నిపథ్‌లో ఉద్యోగం సాధిం చారు. అదే విధంగా పోలీస్ ఉద్యోగాల్లో గ్రామానికి చెందిన మాసయ్య కుమారుడు నరేశ్ ఫైర్ సర్వీస్‌లో ఉద్యోగం సాధించాడు. ఉద్యోగాలు సాధించిన వీరిని బుధవారం సర్పంచ్ వెంకటరమణ, గ్రామస్తులు శుభా కాలక్షలు తెలుపుతూ అభినందిం చారు. అభినందిం చిన వారిలో గ్రామస్తులు, అభ్యర్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీకి 'మోడల్' విద్యార్థి ఎంపిక

పెబ్బేరు, అక్టోబర్ 18: పెబ్బేరులోని తెలంగాణ మోడల్ కళా శాల విద్యార్థి జి.శ్రీకాంత్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక య్యాడు. ఇటీవల మహబూబ్‌న గ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున అండర్-19 కబడ్డీ పోటీల్లో ఆడి ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా జట్టు నుంచి రాష్ట్ర పోటీల్లో ఆడే అవకా శాన్ని చేజిక్కిం చకున్నట్లు కళా శాల ప్రిన్సిపాల్ రాయిస్‌ఫాతిమా, ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో బుధవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించే పోటీల్లో ఆడుతున్నట్లు పేర్కొన్నారు. శ్రీకాంత్ తమ కళా శాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు పేర్కొన్నారు.

పోటీలకు ఎంపికైన శ్రీకాంత్